www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

మంగళవారం 25, జూన్ 2024 పేజీలు : 4

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్
- కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో
- నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



వివరాలు 2లో

# కొత్త చేరికలతో కాంగ్రెస్‌కే నష్టం..!

**గతంలో బి.ఆర్.ఎస్ చేసింది అదే** | **క్యాడర్ ను కాపాడుకోవాలి**



2లో..

రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఎలాంటి ముప్పు లేకపోయిన ఆకర్ష్' ప్రయోగిస్తున్నారు.ఎమ్మెల్యేలను పార్టీ లోకి చేర్చుకుంటున్నారు. పట్టణాల నుంచి పల్లె వరకు అన్ని రాజకీయ పార్టీలకు క్యాడర్ ఉంది.అధికారం లోకి రాలేక పోయిన కమ్యునిస్టు కార్యకర్తలు కూడ ప్రతి ఊర్లో ఉన్నారు.అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు ఆకర్ష్' పేరుతో నాయకులను చేర్చుకుంటూ పోతే. ఏళ్ల నుంచి పార్టీను ఆంటీ పెట్టుకుని,పార్టీ కోసం ఎన్నో, కష్ట, నష్ట లను ఎదుర్కొన్న అసలు సిసలైన కార్యకర్తలకు కు అన్యాయం చేస్తున్నట్లే. కొత్తగా వచ్చిన వారికి పదవులు ఇవ్వాలంటే పాత వారి పదవులు తీసి వారికివ్వడమే. పార్టీ కోసం కష్టపడిన వారు,ఈ రోజు కాకుంటే రెపైన పార్టీ బలపడుతుందని నమ్మి, పార్టీకి భవిష్యత్తే ఉండదన్న భావన వచ్చినప్పటికీ పార్టీని వదిలి పెట్టని వారు,ఇలా ఏళ్ళుగా పార్టీ ను ఆంటీ పెట్టుకుని ఉన్న వారు ప్రతి గ్రామంలో ఉన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ అభిమానులు కార్యకర్తలు, కాంగ్రెస్ ఎప్పటికప్పుడు బలంగా ఉందన్న భావన కలుగ చేస్తూ పార్టీను క్షేత్ర స్థాయిలో సజీవంగా ఉంచారు.

• సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) అక్షరం న్యూస్



శ్రీశైలం హైడల్ జెన్కో నాలుగో యూనిట్ పనులకు

## త్వరగా టెండర్లు పిలవండి

- రెండు కోట్లు ఖర్చు పెట్టే నిర్ణయం కోసం 60 కోట్లు పోగొట్టుకోవడం అర్థం లేని పని..
- స్వీపర్ నుంచి సి ఈ వరకు ఒక కుటుంబం.. అందరం కలిసి సంపద సృష్టిద్దాం..
- ఏ సమస్య వచ్చినా వినడానికి ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉంది
- పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తుంది ..
- శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ హైడల్ జెన్కో సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

ఖమ్మం/తల్లాడ (అక్షరంన్యూస్): షార్ట్ సర్క్యూట్ ప్రమాదంలో మరమ్మతుకు గురైన యూనిట్ 4 పనులకు త్వరితగతిన టెండర్లు పిలవాలని డిప్యూటీ సీఎం విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు జెన్కో అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ హైడెల్ పవర్ జనరేషన్ ప్రాజెక్టులో పర్యటించి మంత్రి జూపల్లి, ఇంధన శాఖ సిఎండి ఎస్ .ఏ. ఎం.రిజ్వీ తో

మిగతా2 లో..

## మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలి

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్...**

మహబూబాబాద్ /గార్ల /అక్షరం న్యూస్: మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సోమవారం మహబూబాబాద్ మండలంలోని రెడ్యాల ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ తనిఖీలో భాగంగా ఆశ్రమ పాఠశాలలోని పిల్లలకు మౌలిక వసతులు, బోజన సౌకర్యాలు ఎలా ఉన్నాయి అనే విషయాన్ని పిల్లలతో స్వయంగా మాట్లాడి తెలుసుకున్నారు. బోజనతయారు షెడ్ ,మరుగుదొడ్లలో మరియు పరిసర ప్రాంతాలలో లైటింగ్ తక్కువగా ఉన్నందున రేపటి వరకు ఆయా ప్రాంతాలలో లైటింగ్, నల్లలు ఏర్పాటు చేయాలని,

మిగతా2 లో..



## గంజాయికి అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దు



**గోదావరిఖని ఏసిపి మడత రమేష్**

**గంజాయితో పట్టుబడ్డ ముగ్గురు నిందితులని రిమైండర్**

రామగిరి (పెద్దపల్లి జిల్లా) అక్షరం న్యూస్ : గంజాయికి అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎవరైనా గంజాయి అమ్మడం కానీ, త్రాగడం కానీ చేస్తే అది చట్టరిస్తా నేరం రామగుండము కమీషనర్ ఎం శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఆలా చేసేవారి పైన ప్రత్యేక ద్రుష్టిసారించడం జరుగుతున్నది గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ తెలిపారు. సోమవారం పెద్దపల్లి జిల్లా మంథని పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ పాల్గొని మాట్లాడుతూ

మిగతా2 లో..

# కొత్త చేరికలతో కాంగ్రెస్‌కే నష్టం..!

(మొదటి పేజీ తరువాయి)

చాలా సార్లు లీడర్లు పార్టీ మారిపోయినా క్యాడర్ మాత్రం పోలేధు. పార్టీ కోసం సంఘర్షించారు, అయితే కార్యకర్తలు ఎవరికి విరుద్ధంగా ప్రచారం చేశారో,ఎవరిను ఎదురించి పార్టీ ను బతికించుకున్నారో, అధికారంలోకి రాగానే మళ్ళీ వారినే పార్టీలోకి చేర్చుకోవడం చాలా మందికి రుచించడం లేధు. ఒక పార్టీను బలహీన పరిస్తే దాని స్థానం ఖాళీగా ఉండదు మరో పార్టీ తప్పకుండా తీసుకుంటుంది. బి.ఆర్.ఎస్.ను బలహీన పరిస్తే, బి.జె.పే.బలపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇక్కడొక విషయం గమనించాలి,ఇప్పుడు గెలిచిన బి.ఆర్.ఎస్. నాయకులందరూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఓడించేందుకు ప్రయత్నించిన వారే, ఇప్పుడు కాంగ్రెస్ లోకి చేరేందుకు సుముఖంగా ఉన్నవారంతా నామ మాత్రనికే నియోజక వర్గ అభివృద్ధి కోసం పార్టీ మారుతున్నట్లు ప్రకటిస్తున్నారే గాని అసలు ఉద్దేశ్యం మాత్రం పదవులు,నామినేటెడ్ పదవులు, ఇంకా ఆర్థిక ప్రయోజనాలు ఆశిస్తున్నవారే. వీరిలో ఎక్కువ మంది నాయకులు ముందు కాంగ్రెస్ లో ఉన్న వారే, గడ్డు కాలం లో పార్టీ ను వదిలి, స్వప్రయోజనాల కోసం బి.ఆర్.ఎస్ లోకి జంప్ అయ్యారు, మళ్ళీ ఇప్పుడు అధికార పార్టీతో దోస్తీ కోసం ప్రయత్నాలు సాగిస్తున్నారు.ఒక రకంగా చెప్పాలంటే వీరంతా అవకాశ వాధులు, అధికారం ఎటు ఉంటే అటు వైపు జంప్ అయ్యే నాయకులు, గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యకర్తల్ని గుర్తిస్తామని వారందరికీ తగిన పదవులు ఇస్తామని బహిరంగ ప్రకటన చేశారు. కాంగ్రెస్ క్యాడర్ లో అలజడి పార్టీ కె ప్రమాదం.రాబోయో మరో ఐదేళ్లు,అధికారంలోకి రావాలంటే పాలన తో పాటు క్యాడర్ పై దృష్టి కేంద్రీకరించాలి.నాయకులు లేకపోయినా క్యాడర్ ను బతికించుకోవాలి.అలాంటి క్యాడర్ కోసం కొత్త నాయకులతో ఇబ్బందులు రాకుండా ఆశ్వాసం ఇస్తూ వారికి తగిన ప్రాతినిధ్యం కల్పించాలి.అప్పుడే కె.సి.ఆర్ లాంటి నాయకుడిని ఎదుర్కొని పాలన సాగించ వచ్చు.ఇక ప్రతిపక్షం లేకుండా చేయాలని కె.సి.ఆర్ చేసిన తప్పుకు,లాభం కంటే నష్టం ఎక్కువగా జరిగింధి. పార్టీ లో గ్రూపులు పెరిగి పోయి,పదవుల లొల్లి పెరిగిపోయింది. ఒక వర్గానికి పదవి వస్తే, మరో వర్గం స్వంత పార్టీ నే బద్నామ్ చేసిన ఎన్నో సంఘటనలు ఉన్నాయి.అతిగా ఏది ఉన్న అది చేటుకు దారి తీస్తుంది.కె.సి.ఆర్ తో జరిగింది అదే. ఒక్కో నియోజక వర్గం నుంచి టికెట్ ఆశావాహులు ఎక్కువై పోవడం,తో పాటు ప్రతిపక్షం లేకుండా చేసి, అంతా తనదైన విధంగా చేసిన పాలన బెడిసి కొట్టింది. టికెట్ రాని వారు పరోక్షంగా ఇతర పార్టీ లకు మద్దతు తెలుపడం లాంటి ఘటనలతో కేడర్ కూడ అయోమయ స్తితి కు చేరుకుంది.కె.సి.ఆర్ ఓటమి కు ఇధి కూడ ఒక కారణమే,కాంగ్రెస్ నాయకత్వం కూడ అదే తప్పిదాన్ని రిపీట్ చేయబోతుందా అనే అనుమానాలు మొదలవుతున్నాయి. ప్రస్తుతం కాంగ్రెస్ సంఖ్య బలం 69కి చేరింది. బీ.ఆర్.ఎస్ కు 34 మంది ఎమ్మెల్యేలు మిగిలారు. ప్రతిపక్షాన్ని అలాగే ఉండనిస్తూ తన పార్టీ ను బలోపేతం చేసుకునే దిశ లో అడుగులు వేసి ప్రజాధరణ పెంచుకోవాలి.గతం లో వై.ఎస్.ఆర్.చేసింది కూడ అదే. అందుకే కేవలం ఒంటి చేత్తో రెండోసారి గెలుపు సాధించారు.ప్రభుత్వానికి తగినంత సంఖ్య బలం, ఎలాంటి ముప్పు లేనప్పుడు ఆకర్ష్'లాంటి చర్యల తో లాభం కంటే నష్టం జరిగే అవకాశాలే ఎక్కువగా ఉంటాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

- అక్షరం ప్రతినిధి

(మహమ్మద్ యూసుఫ్ అలీ)

# శ్రీశైలం హైడల్ జెన్కో నాలుగో యూనిట్ పనులకు త్వరగా టెండర్లు పిలవండి

(మొదటి పేజీ తరువాయి)



పాటు స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి సమావేశం నిర్వహించారు.ఒక సీజన్లో మూడు నెలల్లో 60 కోట్ల విలువైన విద్యుత్తును ఇక్కడ ఉత్పత్తి చేస్తాం.రెండు కోట్ల రూపాయల ఖర్చు అయ్యే మరమ్మతు పనుల విషయంలో నిర్ణయం తీసుకోవడంలో జాతీయ మూలంగా 60 కోట్ల విలువైన విద్యుత్తును కోల్పోవడం అర్థం లేని పని అని డిప్యూటీ సీఎం తెలిపారు భట్టి విక్రమార్క అన్నారు. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ హైడెల్ జెన్కో ప్రాజెక్టు తెలంగాణకు గర్వకారణమైంది అన్నారు. ప్రపంచవ్యాప్తంగా సాంకేతికంగా ప్రసిద్ధిగాంచిన హిటాచి సంస్థ ఈ ప్రాజెక్టును నిర్మించింది అన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం పొందే అవకాశం ఈ ప్రాజెక్టులో ఉంది అన్నారు. ఈ ప్రాజెక్టులో చోటు చేసుకున్న 20 20 నాటి దుర్ఘటన అందరికీ బాధాకరమైన సంఘటనగా పేర్కొన్నారు. నాటి షార్ట్ సర్క్యూట్ ప్రమాదం నుంచి యూనిట్ ని కాపాడే క్రమంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి, అమరుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబాలకు ఎప్పుడు ఏం కావాలన్నా ఈ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. మారిన కాలమాన పరిస్థితుల్లో ప్రతి పనికి, అభివృద్ధికి విద్యుత్ అనేది ప్రధాన ఆధారంగా ఉంది అని తెలిపారు.జెన్కో ప్రాజెక్టుకు సంబంధించి ఎంత త్వరగా నిర్ణయాలు తీసుకుంటే అంత మంచిదని,తక్కువ ఖర్చుతో ఎక్కువ ఉత్పత్తి ఇక్కడ సాధించవచ్చు అని తెలిపారు. ఫలితంగా తక్కువ ధరలకే తెలంగాణ ప్రజలకు విద్యుత్తును అందుబాటులోకి తీసుకొచ్చే అవకాశం ఉంటుందన్నారు. గత ప్రమాదం నుంచి పని ప్రాంతాల్లో భద్రతాపరమైన చర్యలకు సంబంధించి ఏం నేర్చుకున్నారని అధికారులను ప్రశ్నించారు. అంగారక గ్రహం పై రాకెట్ను పంపిస్తున్న సమయంలో, గుండు సూది కదిలిన కనిపించే సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్నప్పుడు ప్లాంట్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, వాటిని అధికారులు కనెక్ట్ చేసుకోవడం వంటివి చేపట్టాలన్నారు. ప్లాంట్ లోకి వచ్చే ప్రతి మనిషికి చిన్న ఆక్సిజన్ సిలిండర్ తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. భద్రతా చర్యల విషయంలో నిధులు సమస్య కాదు, మనిషి ప్రాణం విలువైనది, స్వీపర్ నుంచి సీఈ వరకు ఇదే సూత్రం వర్తిస్తుందన్నారు.

ప్లాంట్లో భద్రతా చర్యలకు సంబంధించి కమిటీ ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.టెల్ పాండ్ తెగిపోయింది మరమ్మతులు చేయలేదని ఎమ్మెల్యేలు సమావేశంలో దృష్టికి తెచ్చారు, దీనికి సంబంధించి ఎమ్మెల్యేలు ప్రతిపాదిస్తూ లేఖలు ఇస్తే వెంటనే ఆ పనులు చేపడదామని డిప్యూటీ సీఎం అన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం, విద్యుత్ శాఖలో స్వీపర్ నుంచి సిఇ వరకు ఒక కుటుంబంలా పనిచేయాలని, అందరం కలిసి సంపాదన సృష్టించి ఆస్తులు పెంచాలని సూచించారు. ఏ సమస్య వచ్చినా వినడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది, పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తుందని తెలిపారు.. ఆర్టిజన్ల రెగ్యులరైజేషన్, ఉద్యోగులకు డి మోషన్స్ ఒంటి అంశాలు తన దృష్టికి వచ్చాయని ఈ అంశాలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని తెలిపారు. సమావేశంలో ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, మెగా రెడ్డి, కసిరెడ్డి నారాయణ రెడ్డి, రాజేష్ రెడ్డి, పరిణికా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఉపసంచాలకులు ఎర్రయ్యను ఆదేశించారు.
ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో దాదాపు292 మంది విద్యార్థులు ఉన్నారని, వారికి సరిపడ వసతులు ఏర్పాటు చేయాలని, భోజనం మెనూప్రకారంగా పౌష్టిక ఆహారం అందించాలని అన్నారు.
పాఠశాల మరియు పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించారు...పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఈ సందర్భంగా ఉపసంచాకులు ఎర్రయ్యను ఆదేశించారు.



## గంజాయికి అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దు

(మొదటి పేజీ తరువాయి)

రామగిరి మండలం నాగేపల్లి గ్రామములో గంజాయి తరలిస్తుండగా పట్టుబడిన ముగ్గురు వ్యక్తులను రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో గల నాగేపల్లి గ్రామంలో మల్యాల మణిప్రసాద్ ఇంటికి సమీపంలో రోడ్డు వద్ద తన స్నేహితులు అయిన ముగ్దుమ్ పురం గ్రామం, మండలం జిల్లా కరీంనగర్ కి చెందిన బుర్ర వంశీ కృష్ణ, పప్పు అనిల్ మరియు సిరిసిల్ల శివ సాయి అను ముగ్గురు వ్యక్తులు 3.5 కిలో లు గంజాయి, విలువ అందాజుగ 87500/- రూ, లు గల గంజాయిని మోటార్ సైకిల్ పై మల్యాల మణి ప్రసాద్ ఇంటిదగ్గర అమ్ముచుండగా తేదీ 23 జూన్ 24 ఆదివారం రోజున పట్టుబడినారు. వెంటనే వీరి దగ్గర ఉన్న గంజాయిని, మోటార్ సైకిల్ ( హీరో హొండా గ్లామర్ )ని మరియు వారి యొక్క మొబైల్ ఫోన్లను సీజ్ చేసివారిపై కేసు నమోదు చేయడం జరిగినది. తర్వాత వీరందరినీ మంథని సిఐ ఎన్ వెంకటేశ్వర్లు అరెస్టు చేసి సోమవారం రోజున రిమాండ్ కొరకు కోర్టుకు పంపించడం జరిగిందని తెలిపారు.గంజాయికి తాగడానికి బానిస అయి, జల్సాలకి అలవాటు పడి ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చని జీవితాలు నాశనం చేసుకోవద్దని గంజాయి అమ్మిన ను తాగిన కొన్నాను చట్టరిత నేరమని కావున ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే వారిపై తప్పకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది ఏసీపీ తెలిపారు.. ఈ కార్యక్రమంలో రామగిరి ఎస్సై కాట్రపు సందీప్ పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**పెద్దపల్లి, ప్రతినిధి అక్షరం న్యూస్:** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ , జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్, ఆర్డీఓ బి.గంగయ్య లతో కలిసి పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. గోదావరిఖని విటల్ నగర్‌కు చెందిన మహమ్మద్ రెహాజుద్దీన్ తాను ఎంఏ ఇంగ్లీష్, పిజిడిసిఏ పూర్తి చేసానని, తనకు కలెక్టరేట్ లో లేదా ప్రభుత్వ రంగ కార్యాలయంలో ఏదైనా విభాగంలో డేటా ఎంట్రీ ఆపరేటర్ గాని, రికార్డ్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ కాంట్రాక్ట్ పద్ధతిన ఉద్యోగ అవకాశాన్ని కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధి సొసైటికి రాస్తూ అవకాశం, అర్హత మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం మంగపేట్ కు చెందిన దాముక వెంకటమ్మ తన భర్త మరణించినందున తనకు ప్రభుత్వం అందజేసే వితంతువుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించగా, కాల్వ శ్రీరాంపూర్ ఎంపీడీవో కు రాస్తూ విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం ఇప్పలపల్లి గ్రామానికి చెందిన ఎం.సురేష్ తండ్రి పేరు రాజయ్య ఇప్పలపల్లి నివాసుడైన కొమురయ్య కు తనకు ఆర్థిక తగాదాలు ఉన్నాయని, కొమురయ్య సర్వే నెంబర్ 786/బి/3/2 లో గల భూమిపై తాను సుల్తానాబాద్ కోర్టులో దావా వేయడం జరిగిందని, ఇట్టి సర్వే నంబర్లలో ఎలాంటి మార్పులు, చేర్పులు, లావేదేవీలు జరగకుండా నిలువరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రామగుండంలో లక్కీ డ్రా ద్వారా ఎంపిక కాబడిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు తమకు ఇండ్లను కేటాయించాలని కోరుతూ దరఖాస్తు సమర్పించగా, వారి దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ వివరాలు తెప్పించుకుని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని లబ్ధిదారుల బృందానికి తెలియజేసారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ., సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాల్యంపై పుస్తకాల భారం...?

**మహబూబాబాద్ /గార్ల /జూన్ 24/అక్షరం న్యూస్:**



నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన తరుణంలో విద్యార్థులపై మళ్లీ బ్యాగు భారం మొదలైంది. అడుతూ పాడుతూ చదువుకోవాల్సిన వయసులో పుస్త కాల భారం విద్యార్థులకు శాపంగా మారుతోంది. ఏటా పై తరగతికి వెళ్తుంటే, పుస్తకాల సంఖ్య కూడా పెరుగుతోంది. ప్రైవేటు స్కూళ్లలో పిల్లలు.. బ్యాగు నిండా పుస్తకాలతో నాలు గైదు అంతస్తుల మెట్టు ఎక్కేందుకు నానా తంటాలు పడుతున్నారు. ఫలితంగా పట్టుమని 15 ఏళ్లు నిండక ముందే చాలా మంది నడుము, మెడ నొప్పి, కండరాల సమస్యల తో సతమతమవుతు న్నారు. విద్యార్థులకు గుణాత్మక నైపుణ్యత విద్యను అందించాలని విద్య హక్కు చట్టం చెబుతున్న ప్రైవేటు విద్యాసంస్థల యాజమా న్యం పట్టించుకునే పాపాన పోలేదు. పుస్తకాల భారం తగ్గించాల ని,2006లో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకొచ్చిన ప్పటికీ, వాటిని అమలు చేయడం లేదు,దీంతో విద్యార్థులు అవస్థలు పడుతూనే ఉన్నారు..

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ములుగు/నూగూర్ వెంకటాపురం/జూన్ 24/అక్షరం న్యూస్:** 132 %ఎజ% కమలాపూర్ నుండి132 %ఎజ% నూగూరు వెంకటాపురం వచ్చు లైన్ లో అత్యవసర మర మ్మతులు ఉన్నందున నేటి నుండి ఉదయం 10:00 గంటల నుండి మధ్యానం 02:00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్ప డుతుందని విద్యుత్ శాఖ డి ఈ తెలిపారు. నూగూరు వెంకటాపురం మరియు వాజేడు మండల విద్యుత్ వినియోగదారులు సహ కరించ వలసినదిగా పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా జగదీశ్వర్ గౌడ్ జన్మదిన వేడుకలు

**- గజమాలతో సత్కరించిన మిరియాల రాఘవరావు**



**శేరిలింగంపల్లి జూన్ 24 అక్షరం ప్రతినిధి :** శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మిరియాల రాఘవరావు ఆధ్వర్యంలో జగదీశ్వర్ గౌడ్ జన్మదిన సందర్భంగా ఆయనని గజమాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శు భాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిర్యాల ప్రీతం, విష్ణుమూర్తి , సుబ్బారావు, సత్తిబాబు, బుజ్జి, జగన్నాథ రావు, పరదేశి నాయుడు, శ్రీను, కృష్ణ, వెంకటేశ్వరరావు, చలం ప్రసాద్, శ్రీనివాస్, సుబ్రహ్మణ్యం, నరేందర్, యాదయ్య పాల్గొనడం జరిగింది.

## క్రీడా పాఠశాలలో ప్రవేశానికి క్రీడా పోటీలు





**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జూన్ -23(అక్షరం న్యూస్ ):** మండల నోడల్ అధికారి ఎన్ రాజిరెడ్డి, మండల విద్యాధికారి భూక్య బన్నజీ ఆధ్వర్యంలో. మండల వ్యాయామ విద్యాధికారి బుచ్చిరెడ్డి పర్యవేక్షణ లో క్రీడా పాఠశాలల్లో 4వ తరగతిలో ప్రవేశాల కొరకు పోతుగల్ స్కూల్లో సోమవారం విద్యార్థులకు ఎంపిక పోటీలు నిర్వహించారు.సామర్థ్య పరీక్షలువిద్యార్థులకు ఎత్తు, బరువు, 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, 60 మీటర్ల షటిల్ రన్, 800 మీటర్ల రన్నింగ్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, మెడిసిన్ బాల్త్రో, వర్టికల్ జంప్ తదితర పరీక్షలు నిర్వహించారు ఇందులో మంచి నైపుణ్యం కనపరచిన విద్యార్థి విద్యార్థులను చివరి దశ ఎంపిక పోటీలకు ఎంపిక చేశారు అలాగే ఈ శారీరక సామర్థ్య పోటీలలో మంచి నైపుణ్యం కనపరచిన 10 మంది బాలురు 10 మంది బాలికలను ఈ నెల 27,28,29 తేదీన రాజన్న సిరిసిల్ల లో జరిగే క్రీడాలలో ప్రతిభ చూపిన వారిని ఎంపిక చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిదిగా విచ్చేసిన పోతుగల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధా కిషన్ మాట్లాడుతూ చిన్ననాటి నుంచి శారీరకంగా, మానసికంగా అభివృద్ధి సాధించేందుకు, క్రమశిక్షణను అలవర్చుకోవడానికి క్రీడా పాఠశాల లు ఉపయోగ పడతాయని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల వ్యాయామ విద్యాధికారి బుచ్చిరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు అనిల్, పర్శరాములు, రాజశేఖర్, శ్రీనివాస్, శ్యామ్ వివిధ పాఠశాల ల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పెంచిన వేతనాలు అమలు చేయాలని సమ్మె బాట పట్టిన జనరల్ ఆసుపత్రి కార్మికులు






**- ప్రభుత్వం వేతనాలు పెంచి రెండేళ్లు గడుస్తున్న అమలుకు నోచుకోలేదని కార్మికుల ఆందోళన .**

**- రాష్ట్రవ్యాప్తంగా 15600 నాగర్ కర్నూల్ లో 7600రూపాయాలే.**

**- కోర్టులో రిట్ ఫికేషన్ వేసిన ఎస్ ఎస్ సి ఏజెన్సీ అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి.**

**- మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి. పి సురేష్ డిమాండ్.**

**నాగర్ కర్నూల్ జూన్ 24(అక్షరం న్యూస్):** పెంచిన వేతనాలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి పారిశు ధ్ధ్య కార్మికులు. సెక్యూరిటీ సెక్యూరిటీ సిబ్బంది పేషంట్ కేర్ సిబ్బంది సోమవారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నేతృత్వంలో ఉదయం ఏడు గంటల నుండి సమ్మె బాట పట్టారు. దీనితో ఆందోళన చేపడుతున్న పారిశు ధ్ధ్య సెక్యూరిటీ పేషెంట్ కేర్ కార్మికులతో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రఘు చర్చలు జరిపి సమ్మె విరమించాలని కోరారు. రాష్ట్ర మంత పెంచిన 15600 వేతనం నాగర్ కర్నూల్ 7600 వేతనాలు ఇదెక్కడి న్యాయం పెంచిన వేతనాలు అమలు చేసేవరకు సమ్మె విరమించేది లేదని కార్మికులు తెగేసి చెప్పారు . కార్మికులకు మద్దతు గా సమ్మె లో పాల్గొన్నా తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 2023 జూన్ నెల నుంచి ఆస్పత్రి కార్మికులకు 15600 వేతనాలు అప్పటి రాష్ట్ర ప్రభుత్వం పెంచిందని ఈ వేతనాలు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో డీఎంఈ, టీవీవిపి పరిధిలోని అన్ని ఆసుపత్రిలో అమలవుతూ రెండు సంవత్సరాలు గడుస్తున్న నాగర్ కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో మాత్రం టెండర్ల ఎంపికలో గందరగోళం నెలకొన్నది దీని ఫలితంగా కార్మికులకు ఏడు సంవత్సరాల నుండి నయా పైసా కూడా వేతనం పెంచకుండా. పని భారం పెంచుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు వేతనాలు పెంచాలని అనేక దఫాలుగా వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు ఆందోళనలు చేపడుతూ వైద్యశాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ . జిల్లా మంత్రి . ఎమ్మెల్యే దృష్టికి తీసుకవెళ్లినా సమస్యకు పరిష్కారం లభించడ లేదని అన్నారు. ఆసుపత్రిలో ఉన్న ప్రస్తుత ఎస్ఎస్సి ఏజెన్సీ కాంట్రాక్టర్ కార్మిక చట్టాలకు ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధంగా ఆసుపత్రి కార్మికులకు కేవలం 7 600 వేతనం చెల్లిస్తూ భారీ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ఇట్టి సమస్యపై ఎస్ఎస్సి ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలని కింది నుంచి పై స్థాయి వరకు అనేకసార్లు ఫిర్యాదులు చేసిన చర్యలు శూన్యమన్నారు. ఇలాంటి అవినీతి అక్రమాల ఎస్ఎస్సి ఏజెన్సీ నిర్వాహకులే కోర్టులో రిట్ పిటిషన్ వేసి టెండర్లు పూర్తి కాకుండా కాలయాపన చేస్తూ కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆయన మండిపడ్డారు. జిల్లా కలెక్టర్ . గౌరవ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు , స్థానిక ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేశ్ రెడ్డి , డీఎంఈ ప్రత్యేక చొరవ తీసుకొని కార్మికులకు తగు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, ఏఐటీయూసీ నాయకులు తుమ్మల శివుడు సురేష్ ఆసుపత్రి కార్మికులు మణెమ్మ గౌరమ్మ బాలకిష్టమ్మ, నాగమణి,సంతోషమ్మ,రేణుక,మహేశ్వరి, అజ్మీర, రంజాన్ బి,మన్నెమ్మ, అలివేలమ్మ,రాధా, బూరన్ బీ,శిరిష, జ్యోతి,మనెమ్మ,ఆలీ, రాజ్ గౌడ్,యాదగిరి, ఖలీల్,నిరంజన్, వెంకటేష్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ దిష్టిబొమ్మ దహనం..



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జూన్ -23(అక్షరం న్యూస్ ):** ఆదివారం రాత్రి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమక్షంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కాంగ్రెస్‌లో చేరడం పై ముస్తాబాద్ భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పట్టణ అధ్యక్షులు ఎద్దండి నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీ ఆర్ ఎస్ శ్రేణుల తో కలిసి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు.సంజయ్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తెరాస నేతలు మాట్లాడుతూ తన వ్యక్తిగత కుటుంబ లబ్ధికోసం నమ్ముకున్న పార్టీని వదిలేసి కాంగ్రెస్ పార్టీలో చేరడం సిగ్గు చేటు అన్నారు.ఏ రాజకీయ పార్టీ అయినా సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేయాలని. రాత్రి కి రాత్రి ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడం పై మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రోత్సహిస్తున్న పార్టీ ఫిరాయింపుల అంశంపై అగ్రహం వ్యక్తం చేశారు అధికారంలో ఉన్నామని వీర్రవీగుతూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని కాంగ్రెస్ పార్టీ ని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ప్రజల శక్తి ఎప్పుడు అధికారంలో ఉన్నవారి కన్నా కూడా బలంగా ఉంటుంది.అన్నారు పేరు తెలియని మిమ్మల్ని కెసిఆర్ ప్రజలకు అందుబాటులో తీసుకవచ్చిన ఘనతా కెసిఆర్ దే అన్నారు . ఇలాంటి కష్టసమయంలో బీఆర్ఎస్ కు కొత్త కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ నీతి లేని వ్యవహారాలపై తెలంగాణ ప్రజలు ఆందోళనను ఉధృతం చేశారని . ఈ దెబ్బకు కాంగ్రెస్ పార్టీ తల వంచక తప్పలేదన్నారు. ఆరు గ్యారంటీ ల అమలు లో పూర్తిగా విఫలం అయ్యారని మండి పడ్డారు. ప్రస్తుతం బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యేల ను ఫిరాయింపులకు పాల్పడేందుకు ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ పార్టీకి మళ్లీ కచ్చితంగా ప్రజలు బుద్ధి చెప్తారని హెచ్చరించారు . ఈ కార్యక్రమం లో కార్యక్రమంలో మాజీ పార్టీ అధ్యక్షులు కొమ్ము బాలయ్య, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు ఉల్లి యాదిమల్లేశ్, నాయకులు చెవుల మల్లేశ్ యాదవ్, విద్యార్థి విభాగం మండలాధ్యక్షులు నవాజ్, నాయకులు శీలం స్వామి, ముక్క మల్లయ్య, దోరగల్ల బాలయ్య,జ్వాల బిక్షపతి కంచం నర్సింలు, భరత్, శరయ్య, మనోహర్, నవీన్, సతీష్, ఘని తదితరులు పాల్గొన్నారు.

# సర్కారు మారిన, విద్యావ్యవస్థలో కనిపించని మార్పు...

- స్కూల్ ఫీజు, పాఠ్యపుస్తకాల ధర నిర్ణయించడంలో ప్రభుత్వం విఫలం...
- బయట మార్కెట్లో కొన్న పుస్తకాలకు నో పర్మిషన్...
- జిల్లాల్లో అధికారుల పర్యవేక్షణ కరువు...
- నిబంధనలు పాటించని ప్రవేట్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలి...
- ప్రైవేట్ స్కూల్లో దోపిడీని అరికట్టాలి...
- పర్మిషన్ లేకుండా పుస్తకాల అమ్ముతున్న పాఠశాల గుర్తింపును రద్దు చేయాలి...
- విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి...
- ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు 25 శాతం ఉచిత విద్యను అందించాలి...
- ఎల్ కేజీ నుంచి ఇంటర్మీడియట్ వరకు అధిక ఫీజులు...
- ఆదేశాలకే పరిమితమైన డీఈఓ ను సస్పెండ్ చేయాలి...
- పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్,
- ఎల్ ఎస్ ఓ జిల్లా అధ్యక్షులు శివ వర్మ డిమాండ్...





**మహబూబాబాద్/గార్ల /జూన్ 24/అక్షరం న్యూస్:** మహబూబాబాద్ జిల్లా ప్రైవేట్ విద్యా సంస్థలలు, పాఠశాల ఆవరణలో జోరుగా అమ్మకాలు తెరలేపారని పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్, ఎల్ ఎస్ ఓ జిల్లా అధ్యక్షులు శివ వర్మ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు తెరుచుకున్నాయని,ఈ నేపథ్యంలో ప్రవేట్ విద్యా సంస్థలు విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠ్య పుస్తకాలు కొనాలని ఆదేశాలు జారీ చేశారు. తల్లిదండ్రుల ఫోన్లోకు మెసేజ్లు యజమాన్యం వారు పంపిస్తున్నారు. పాఠ్య పుస్తకాలు కొనుగోలు చేయాలని, జిల్లాలో యదేచ్ఛగా పాఠ పుస్తకాల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతున్న విద్యాశాఖ అధికారులు కన్నెత్తి చూడడం లేదు, దీనికి కారణం ముందే వారికి మామూలు ముట్టాయి అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి అని అన్నారు. మహబూబాబాద్ జిల్లా లో కొన్ని పాఠశాలలో నర్సరీ విద్యార్థుల పుస్తకాలు 5 వేల నుంచి 10 వేల రూపాయల వరకు అమ్ముతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు.అధిక ధరలకు విక్రయిస్తే పేద విద్యార్థుల తల్లిదండ్రులు ఎలా కొనుగోలు చేస్తారు అని ప్రశ్నించారు. ఐదు నుంచి పదోవ తరగతి వరకు విద్యార్థులకు పుస్తకాలు 10వేల నుండి 20 వేల వరకు అమ్మకాలు జరుపుతున్నారని తెలిపారు.పాఠ్య పుస్తకాలపై ఒక ధర ఉంటే అమ్మకాలు మాత్రం మరో ధరకు అమ్మకాలు జరుపుతున్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలు గత సంవత్సరం నుంచే వ్యాపారం మొదలు పెట్టారు. వీటిని చూసే విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వివరిస్తున్నారని తెలిపారు. వెంటనే పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని పాఠ్యపుస్తకాలు సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే పాఠశాల ఎదుట ప్రత్యక్ష ఆందోళనలు చేపడతామని అన్నారు.

# చట్ట ఉల్లంఘనకు పాల్పడ్డ నలుగురికి జరిమానా



**హనుమకొండ/భీమదేవరపల్లి/జూన్ 24(అక్షరం న్యూస్):** నాటుసారా తయారీ, విక్రయాలు చేస్తున్న నలుగురు మహిళలకు రూ.1 లక్ష 80 వేలు జరిమానా విధించినట్లు ఎక్సైజ్ సిఐ చంద్రమోహన్ సోమవారం తెలిపారు. ఎక్సైజ్ సిఐ తెలిపిన వివరాల మేరకు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులోని వడ్డెర కాలనీలో వారం క్రితం నాటు సారా కాస్తున్నారనే వక్కా సమాచారంతో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నాటుసారా తయారీ చేస్తున్న ప్రాంతంలో నాటుసారాకు వినియోగించే సామాగ్రి వదిలి నలుగురు మహిళలు పారిపోయారు. పరారిలో ఉన్న లక్ష్మీ, స్వరూప, రేణుక, కొమురమ్మలను పట్టుకుని కేసు నమోదు చేసారు. సోమవారం భీమదేవరపల్లి తహసీల్దార్ ఆర్. ప్రవీణ్ కుమార్ ఎదుట హాజరు పరుచగా, నలుగురు మహిళలకు రూ.1లక్ష 80 వేలు జరిమాన విధించినట్లు తెలిపారు. గతంలో నాటుసారా తయారీ, విక్రయాలు చేసి బైండోవర్ కేసులు నమోదై ఉండడంతో మరోసారి చట్ట ఉల్లంఘనకు పాల్పడితే పిడి యాక్ట్ నమోదు చేసే అవకాశం ఉందన్నారు. ములుకనూరు ఒడ్డెర కాలనీ, రాంనగర్ తండా, చుట్ట పక్కల ఎవరైనా నాటు సారా తయారీ, విక్రయాలు చేస్తే కాజీపేట ఎక్సైజ్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. తప్పించుకు తిరుగుతున్న మరో మహిళ సరోజనను త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు. ఇందులో ఎక్సైజ్ ఎస్ఐ మమత, హెడ్ కానిస్టేబుల్ ఖలీల్, లాలయ్య, కోటిలింగం, అయూబ్ ఉన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పరీక్షలు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 24 అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర వసతిగృహాల సంక్షేమాధికారుల పరీక్ష మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం పకడ్బందీగా ప్రారంభమైంది. రెండు పూటల జరిగిన పరీక్షకు మంథని కేంద్రానికి 150 మందిని కేటాయించారు. ఉదయం, మధ్యాహ్నం 110 మంది హాజరు కాగా 40 మంది గైర్హాజరైనట్టు ప్రిన్సిపల్ చెరుకు శ్రీధర్రెడ్డి తెలిపారు. భారీ బందోబస్తు నడుడు పరీక్ష ప్రశాంతంగా జరిగింది. విద్యార్థులను మెటల్ డిటెక్టర్ ల సహయంతో తనిఖీలు 'నిర్వహించి లోనికి పంపించారు. పరీక్ష జరుగుతున్న తీరును ఫ్లైయింగ్ స్క్వాడ్, గోదావరిఖని అడిషనల్ డిసిపి రాజు, మంథని సీఐ ఎం వెంకటేశ్వర్లు, ఎస్ఐలు మధుసూదన్, 'దివ్యలు పర్యవేక్షించారు. ఉదయం ఇరువురు నిర్ణీత సమయానికి రాకపోవడంతో పరీక్ష వ్రాయడానికి అనుమతించలేదు.

## వీధి కుక్కల దాడిలో చిన్నారులకు గాయాలు





**హనుమకొండ/భీమదేవరపల్లి/జూన్ 24(అక్షరం న్యూస్):** వీధి కుక్కల దాడిలో చిన్నారులకు తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని కొప్పూరు గ్రామంలో చోటుచేసుకుంది. సోమవారం గ్రామంలోని వీధి కుక్కల దాడిలో చిన్నారులు కొమ్ముల నందగోపాల్ (8), ఊట్కూరి మనస్విని (3) తీవ్రంగా గాయపడ్డారు. దీంతో చిన్నారులను స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. ఇంటి పరిసరాల్లో ఆడుకుంటున్న చిన్నారులపై వీధి కుక్కలు ఒక్కసారిగా దాడికి దిగాయి.స్థానికులు అప్రమత్తం కావడంతో చిన్నారులకు పెను ప్రమాదం తప్పింది. గ్రామంలోని రోడ్లపై వీధి కుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తూ దాడులు చేయడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. వీధి కుక్కల సంచారాన్ని నియంత్రించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# బీజేఎంసీ అభివృద్ధికి రూ.5111.35 లక్షలకు బడ్జెట్ ఆమోదం

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 24/ అక్షరం న్యూస్ :**
బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ అభివృద్ధికి కౌన్సిల్ సభ్యులందరి సహకారం తీసుకుంటామని మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డిలు తెలిపారు. కార్పోరేషన్ అభివృద్ధికి బడ్జెట్ కేటాయింపుకు సోమవారం కార్పోరేషన్ కమిషనర్ సమక్షంలో కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. అందులో భాగంగా కార్పోరేషన్‌లో పలు అభివృద్ధి పనులకు గాను రూ.5111.35 లక్షలను కేటాయించుకొని ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీటీ రోడ్లకు రూ.88 లక్షలు, 63 వీడీసీసీ రోడ్లకు రూ.1089.70 లక్షలు, 98 అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు రూ.1790.90 లక్షలు, 24 కమ్యూనిటీ హాల్స్‌కు రూ.805 లక్షలు, 4 పార్కులకు రూ.130 లక్షలు, ఇతర పనులకు గాను రూ.1207.75 లక్షలను కేటాయించుకొని ఆమోదించామన్నారు. ఈ మేరకు అందరినీ సమన్వయం చేసుకొని పని చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో-అప్షన్ సభ్యులు, మునిసిపల్ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, జలమండలి అధికారులు పాల్గొన్నారు.




